Reg. No. 757.

అభినవసరస్వతి

యనునొక మాసపత్రిక

అష్టావధాని జనపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరు.

సంపుటము 13	1921 సం॥ డిసెంబరు	12 సంచిక

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు ౬

పోషకులకు రు 10 0 0 చందాదారులకు 3 0 0

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur,
and published at Guntur, by the Editor Ashtavadhani
Janapati Pattabhirama Sastry.

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరిస్వాములవారు.

2 శ్రీ శ్రీ రాజా గద్వాలసంస్థానాధీశ్వర సీతారామ భూపాల బలవంత్ బహద్దరువారు, గద్వాలసంస్థానము.

పోషకులు.

1 రామసింగుగారు, నెల్లూట్ల సాపురపు సంస్థానము మేనేజరు, నెల్లూట్ల.
2 జాగర్లమూడి కుప్పస్వామి నాయుడుగారు, కారంచేడు.
3 జాలూరి వెంకటరత్నంగారు, వకీలు, గుంటూరు.
4 అల్లాడి లక్ష్మణరావుగారు, కరణం, జంగపల్లి.
5 ఎనమంద్ర లక్ష్మీనరసింహముగారు, మర్చెంటు, బెజవాడ.

---

6 రాయవరపు గవర్రాజుగారు, మూలపేట.
7 రంగావఝ్ఝల హనుమయ్యగారు, జిల్లాకోర్టు వకీలు, నర్సారావుపేట.
8 గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానికొండూరు.
9 కందుకూరు లక్ష్మీప్రసాదరావు బహద్దూరు జమీందారుగారు, ఉర్లాం.
10 మోతే గంగరాజుగారు-విస్సన్నపేట గుండేపల్లి యెస్టేటుజమీందారు.
11 కోతా సూర్యనారాయణరావుగారు, మర్చెంటు బెజవాడ.

సహాయులు.

1 పట్వారి నారాయణరావుగారు, క్షీరసాగరము.
2 తమ్మన రామకృష్ణయ్యగారు, మర్చెంటు, బందరు.
3 వెలమకన్ని శోభనాద్రిరావుగారు, అడ్డూరు సివారు.
4 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోజంపాడు.
5 రావిప్రోలు రాఘవదీక్షితులుగారు, పోలీసుసబ్ యినస్పెక్టరు, రామకృష్ణరాజుపేట.
6 పిల్లలమర్రి సోమయాజులుగారు, తహసీలుదారు, ఒంగోలు.
— విశ్వ వెంకటేశశాస్త్రిగారు, చెన్నపట్టణం.
హను హనుమయ్యగారు, నర్సారావుపేట.
వద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు, బెజవాడ.
10 మొదలి శివశంకరరావు దేశముఖుగారు, నల్లబల్లి.
11 జగంకోట రాజారావుగారు, ఏషియాటిక మర్కంటైల్ ఎష్యూరెన్సు కంపెని సెక్రిటరి.
12 కొండూరు నారాయణరావుగారు మర్చెంటు, ఏలూరు.
13 చారబుడ్డి రత్నారెడ్డిగారు, న్యాలపోగుల.
14 నెల్లూట్ల నరసింహారావుగారు, జోనగాం.
15 నెల్లూట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లూట్ల.
16 శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి.

---

17 తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల.
18 గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబుయినస్పెక్టరు, తాడేపల్లి.
19 నారపరాజా వెంకటలక్ష్మీనరసింహారావు దేశముఖుగారు, తమ్మవరం.
20 వేదమూర్తి రాజారాంబాబగారు ఇనాందారు, దోపకొండ.

అభినవసరస్వతి

సంపుటము ౧౩ | గుంటూరు
దుర్మతిసం॥ మార్గశీర్ష మాసము | సంచిక ౧౨

—* పంచములు పీడింపఁబడుచున్నారా? *—

గోవిందరాజు హరిశ్చంద్రరావుచే వ్రాయఁబడినది.

బ్రాహ్మణాదులు పంచముల నధోగతిపాలుచేసిరని కొందఱు వాదించుచున్నారు. కాని పంచముల దశకుఁ బంచములే నిందింపఁ దగియున్నారు. మతియొక్కఁడును భంగపఱచియుండలేదు. కలకత్తాలోని హైకోర్టునందు జడ్జిపనియందున్న సర్ జాన్ వుడ్రోఫ్ [Sir John woodroffe] అను నాంగ్లేయుఁడు [Is India civilized] అను గ్రంథమున నెట్లు వ్రాసెనో చూడుఁడు:—The question of untouchability must be distinguished from that of caste. The Pariah is regarded as unclean, and, in fact his habits are generally so. For this reason, that is, for fear of pollution, he is not allowed to use the walter-wells of the castes.

[అస్పృశ్యతాసమస్య జాతిసమస్యకంటె భిన్నమయినదని యెఱుంగవలెను. పంచముఁడు శుచిలేనివాఁడుగా నెంచఁబడుచున్నాఁడు. నిశ్చయముగా నాతనిచేష్టలు సామాన్యముగా నటులనే యున్నవి. ఈకారణముచేత ననఁగా నశౌచభయముచేత నతఁ డితరవర్ణములనూతులు వాడుకొనకుండఁ జేయఁబడుచున్నాఁడు.]

కాని యాతఁడొక తెలివిలేనిమాట వాడియున్నాఁడు — Nevertheless, the neglect of the Panchamas has been inhuman, a fact which has led to their conversion to christianity in he hope of better social treatment.

[అయినను నితరవర్ణములు పంచములయెడఁ జూపుచున్న యుపేక్షాభావ మమానుషమైయున్నది. తమ సాంఘికగౌరవము హెచ్చునను నాశతో వారు క్రైస్తవమతమును స్వీకరించుట కియ్యదియే కారణమగుచున్నది.]

క్రైస్తవమతబోధకుఁడేమని యుత్తరమిచ్చును? ఐహికసుఖవాంఛచేతఁ గాదనియుఁ బారలౌకికసుఖాభిలాషచేతనే మాలవాఁడు క్రైస్తవమతమును స్వీకరించుచున్నాఁడని

యుంగఁడా తన్మతబోధకుఁ డనుచున్నాఁడు. పూర్వకాలమున నింగ్లాండు మున్నగు దేశములందా మతమును స్వీకరించినవారే సాంఘిక గౌరవమునకై యట్లుచేసిరి. ఆ దేశములందు తని హిందువు భరతఖండమునందు మాత్రమేల వర్తించును? ఈ దేశమున నీమతమునఁ బ్రవేశించిన మాలలు ప్రవేశింపని మాలలకంటె నొకింత భిన్నమయిన భావముచేఁ జూడఁబడుచున్నారని మీరు వాదింపవచ్చును. కాని దీనికిఁ గ్రైస్తవమతము నవలంబించిన పంచములు శౌచము నొకింత పాటించుటయే హేతువు. క్రొత్తమతము చేసినది లేదు. ఏలయన, స్వమతమును విడిచిపెట్టి పరమతమునఁ జేరినందున గౌరవమునకు మారుగా నిరసనమే వారికిఁ బ్రాప్తించును. క్రైస్తవుఁడయిన మాత్రమున సత్కారము రాదు. ఏలయన, హీనమయిన యాచారముగల క్రైస్తవుఁడును దూరముగా నుంపఁబడుచున్నాఁడు. కావున స్నానాదిసంస్కారములచేత నించుక శౌచంబు నాచరించుచున్నట్లు కన్పట్టుటచేతనే క్రైస్తవులయిన పంచము లితరపంచములకంటె భేదంబు నొందుచున్నారు.

అస్పృశ్యత్వమనది సనాతనమత మాటంకముఁ గల్గఁజేయునది గాదు. అది పరమతములసామ్యము గానేరదు. అస్పృశ్యులు శౌచమున ననేకవిధముల భంగ మొందించునవియని మాత్రమే చెప్పవచ్చును. సంపూర్ణమయిన శౌచమునకు నాకరమేదియన, సనాతనమతమే. శౌచము పంచములకును విధింపఁబడియున్నది. కావుననే విజ్ఞానేశ్వరుఁ డిట్టుల వ్రాసియున్నాఁడు:—సాధారణధర్మః అహింసాదిః, నహింస్యాత్సర్వాభూతాని ఇతి అచండాలం సాధారణో ధర్మః [అ 1—శ్లో, 1,] [సాధారణధర్మమన నహింసాదులయినవి. అన్ని భూతప్రాణులను హింసింపఁగూడదను మున్నగు వాక్యములనుబట్టి చండాలునివఱకును సామాన్యమయినధర్మము.]

మనువు సాధారణమయిన ధర్మముల నిటులఁ జేర్కొనియున్నాఁడు [అ-10. శ్లో 63]:—

> అహింసా సత్య మస్తేయం శౌచ మింద్రియనిగ్రహః।
> ఏతం సామాసికంధర్మం చాతుర్వర్ణ్యే౾బ్రవీన్మనుః॥

[హింసచేయకపోవుట, యథార్థాభిధానము, అన్యాయముగాఁ బరధనమును దీసికొనకుండుట, మృజ్జలాదులచే విశుద్ధి, ఇంద్రియసంయమము — ఈరీతిగాఁ జాతుర్వర్ణ్యమునకు సామాన్యమయినధర్మమును సంగ్రహముగా మనువు పల్కియున్నాఁడు.]

కుల్లూకభట్టు దీనిటీకయం దిటుల వ్రాసియున్నాఁడు. పరిక్షణన్యాయార్థా త్రి వర్ణ్యానాం సర్వేషాంధర్మో వేదితవ్యః [ఈ శ్లోకము సంకరజాతులనుగూర్చి చెప్పిన

భాగమున వచ్చినది గావున నైనను దాహరింపఁబడిన ధర్మము వారికిని సంబంధించినదని తెలియనగు, నాలుగు వర్ణములకు మాత్రమే గాదు.]

భవిష్యత్పురాణమున నిట్లు చెప్పఁబడియె:—

ఆనృశంస్య మహింసా చాప్రమాదః సంవిభాగితా।
శ్రాద్ధకర్మాతిథేయంచ సత్య మక్రోధ ఏవచ॥
స్వేషుదారేషుసంతోషః శౌచం నిత్యానసూయతా।
ఆత్మజ్ఞానం తితిక్షాచ ధర్మః సాధారణోనృప॥

[ఓ నృపుఁడా! అక్రౌర్యము, అహింస, అప్రమాదము, దానము, శ్రాద్ధకర్మము, అతిథిపూజనము, సత్యము, క్రోధరాహిత్యము, స్వభార్యానురక్తి, శుచిత్వము, నిత్యానసూయత, ఆత్మజ్ఞానము శీతోష్ణాదిద్వంద్వసహిష్ణుత్వము, ఇది సాధారణధర్మము]

ఐహికసుఖమునకును పారమార్థికసుఖమునకును నీధర్మము చాలదా? దీనినిఁ దృఢీకరించి యట్లుత్తృణీకరించుటవలనఁ గల్గినఫలము నితరవర్ణములు తెచ్చిపెట్టిరని వారిని దూషించుట మంచిపనియా? కావున స్వమతమును విసర్జింపక శౌచాదిగుణములతో శోభిల్లునట్టి పంచములు పరమతమునఁ బ్రవేశించియు శౌచాదిగుణములతోఁ జెలఁగునట్టి పంచములకంటెను నెక్కువగా సంభావింపఁబడఁగలరు. సదాచారయుతులై యన్యమతములను స్వీకరింపనక్కఱలేదు.

పూర్వకాలమున రోమకదేశమునుండి క్రైస్తవులయిన రోమనులు 'బ్రిటను' అనెడు దేశముపై దండయాత్రసలిపి యచ్చటిప్రజలను జయించి క్రీస్తుమతము నక్కడ వ్యాపింపఁజేసిరి. బ్రిటిషువారు రోమనుల యైశ్వర్యమున మోహితులయి వారి యాచారములను గొన్నిటి నవలంబించుటయే గాక వారి మతమును గూడఁ బరిగ్రహింప సాగిరి. ఇప్పు డామతమే యచ్చటఁ జూపట్టుచున్నది. ఆరీతిగానే భరతఖండమందలి పంచములు కొందఱు దమకుఁ బ్రభువులు గావచ్చిన యాంగ్లేయుల యభ్యుదయమునకు మోహమునొంది వారి మతమును సహితము దివ్యమయినదిగా గ్రహించుచున్నారు. భారతీయులలోఁ బంచములు క్రిందివారైయుండుటచేఁ బాశ్చాత్య వేషముల యొక్కయు నాచారములయొక్కయు వలవడుటకు వారు సులభముగా మునుంగుచున్నారు.

మఱియుఁ గ్రైస్తవ మతబోధకులు గొప్పమూలధనము గలవారు. కావున దీనుల సేవకులకుఁ బెద్దజీతములిచ్చుచు మతస్వీకారమున నుత్సాహము నుత్పాదించుచుందురు.

అంతియుకాదు. పంచములకును పాశ్చాత్యులకును సాహారవిహారములందు సామ్యముకొంత కలదు గావునఁ బంచములు పాశ్చాత్యులకొల్వునకు జేరఁగోరుదురు. గోమాంస భక్షణాదులును సురాపానాదులును నుభయులయందును జూపట్టుచున్నవి కదా, పాశ్చాత్యులును దమయాచారవిశేషములచేత నితరవర్ణములనుండి సేవకులను సంపాదింపలేక పంచముల సాహాయ్యము నపేక్షించుచున్నారు. పంచములు పాశ్చాత్యులచేత నీదేశమున నితరజాతులకంటె నెక్కువప్రేమతోఁ జూడఁబడుచున్నారని మాత్రము భ్రమపడఁగూడదు. ఏలయనఁ బశ్చిమ దేశస్థులలోఁ గ్రైస్తవ మతబోధకులు పంచములనొకింతదయతోఁ జూచుచున్నమాట నిజమయినను శేషించిన వారట్లుచేయుటలేదని మగధకామరూపదేశములయందు నీలిమందు తేయాకు మున్నగుతోటలయందుఁ బనిచేయు వారికష్టములను గూర్చి పత్రికలవలన వినినవారికిని స్వయముగాఁజూచిన వారికిని బోధపడును. ఇతరులను స్పృశించుటయు వారిచే స్పృశింపఁబడుటయుఁ ప్రేమకు లక్షణమయినయెడల బ్రాహ్మణాదులట్టి పనులకు సిద్ధపడుటలేదు గావునఁ బంచములయెడఁ బ్రేమలేనివారని చెప్పవచ్చును. కాని యన్నవస్త్రముల నిచ్చుటచేతను, వివాహాదులందు ద్రవ్యమొసంగుట చేతను వసతుల నేర్పాటుచేయుటచేతను యోగక్షేమములను గనిపెట్టుట ప్రేమను సూచింపఁగలదేని బ్రాహ్మణులు మొదలయినవారు పంచములకిట్టిసహాయముఁజేయుచునేయున్నవారు గావునఁ బ్రేమలేనివారుకారని యంగీకరింపవలసియున్నది. ఒకఁడు రజస్వలయైనభార్యను ముట్టుకొనఁడు; అతని కామెయందనురాగములేకపోవునదా? బంధుజననమువలనఁగాని మరణమువలనఁగాని యశౌచము నొందినమిత్త్రుని మఱియొకఁడు స్పృశింపనొల్లఁడు; మైత్రికి భంగము కలిగినదా? కావున స్పర్శనుమానుటకుఁ బ్రేమలేకపోవుట కారణముకాదని యెఱుంగునది. మఱియు నితరవర్ణములు పంచములకుఁజేయుచున్న సాహాయ్యము విదేశములనుండియే తెంచిన బోధకులు వారికిఁజేయుచున్న దానికంటెను విదేశీయులు తమదేశములందలి బీదవారికిఁ జేయుచున్న దానికంటెను నుత్కృష్టమైయున్నది. మతబోధకు లభినయించుచున్న దయ హృదయకుహరములనుండి వెడలినదని నమ్మఁజాలము. ఏలయన, వారియభివృద్ధి యన్యమతములనుండి తమమతములోనికిఁ దీసికొనఁబడిన జనులసంఖ్యనుబట్టి యుండును. ఫిజీ, బర్మా మొదలయిన పరదేశములకుఁ బనివాండ్రను బంపుటవలె నూతనమతమునఁ బ్రవేశింపఁజేయుట; జనమునను సరించి జీతము. మతస్నానమయినతోడనే మతబోధకుల శ్రద్ధ తగ్గుచున్నదనియుఁ గ్రైస్తవమతమునుస్వీకరించిన పంచముల బ్రతుకును బంచ

యొక్క సంప్రదాయమును వీరెఱుంగరు. నిత్యమును జేయవలసిన యజ్ఞము లయిదు, వానిలో భూతయజ్ఞమనునది యొకటి. అందుఁ బురుషుఁడు కొంతయన్నమును దీసికొని తనగృహముయొక్క ద్వారమునకు సమీపమునఁ బదిలముగాఁ జండాలురకున్నగు వారు భుజించుటకా యన్నమునుంచి యటుపిమ్మటఁ దాను లోనికిఁబోయి భోజనము చేయవలయునని విధింపఁబడినది. చండాలురను బీడింపవలెనని మనపూర్వు లుద్దేశించి రేని యిట్లు విధించియుండరు గదా? మనువుయొక్క శ్లోకము నిచ్చుచున్నాఁడను:—

శునాంచ పతితానాంచ శ్వపచాం పాపరోగిణాం
వాయసానాం కృమీణాంచ శనకై ర్నిర్వపేద్భువి ॥ అ. 3. శ్లో. 92.

[అన్నమును శునకములు పతితులు చండాలురు పాపరోగులు కాకులు, పురుగులు మొదలయినవారికై మెల్లగా భూమిమీఁద నుంచవలయును.]

ఇది యవమానముతో భూమిపైఁ బాఱవేయుటకాదు. ఏలయన, వ్యాఖ్యాత యిట్టుల వ్రాసియున్నాఁడు :—

శనకైః యథా రజసా నసంసృజ్యతే తథా భువిదద్యాత్.

[ఎట్లు ధూళితో మిళితముకాదో యట్టుల భూతలమునఁ బెట్టవలయునని చెప్పుటకు శనకైః అని ప్రయోగింపఁబడినది.]

యాజ్ఞవల్క్యస్మృతి [అ 1. శ్లో 103] యిట్లులనియె:—

అన్నం భూమౌ శ్వచండాలవాయసేభ్యశ్చ నిక్షిపేత్.

[అన్నమును భూమియందుఁ గుక్కలు, చండాలురు, కాకులు మున్నగు ప్రాణుల కొఱకుఁ బెట్టవలయును.

ఇట్లు యథాశక్తి రెండుపూటలయందును మిక్కిలియాదరముతోఁ జేయుచుండవలెను.

కావున సమస్తభూతములందును దయతో విలసిల్లుచుండిన మనపూర్వులు చండాలురను బాధించిరని నుడువుట సత్యముకాదు.

మఱియు, నిక్కాలమున ధూమశకటాదుల మూలమున స్పర్శదోషము శిథిలమగుచున్నది. వీధులయందును పాటింపఁబడుటలేదు. అంతియకాదు, జాతీయమహాసభయందు సభ్యత్వమునకుఁ బంచములర్హులుగాఁ బరిగణింపఁబడుచున్నారు. గొప్ప పదవులను దొరతనమువారివలనఁ బొందుచున్నారు. ఇట్టియధికారములను బ్రాహ్మణాదులు నిరాకరించుటలేదు. నిరాకరించుచున్నయెడలఁ బంచములకు సమస్తమును

ముశేచూచుకొనవలసియున్నదనియు, ననుభవముగలవారు చెప్పుచున్నారు. మఱియుఁ బంచము లితరజాతులచేత నిజముగా బాధింపఁబడుచున్నపక్షమున, ద్వేషభావముచేత వారలందఱును స్వమతమును విసర్జించి పరమతములనవలంబించియుందురు. కాని, యట్లు కాలేదు. వారిలో ననేకులు తమసంఘమును విడిచిపెట్టలేదు; కొందఱుమాత్రమే యితరసంఘములందుఁ బ్రవేశించిరి. అట్లుప్రవేశించినవారయినను రక్తసంపర్కములేనివారు కొంతసంస్కారముతో మరలఁ దమసంఘమునఁ బ్రవేశింపఁగలరు. మఱియుఁ బాశ్చాత్యధర్మసంఘట్టనమువలన బ్రాహ్మణాదివర్ణములన్నియును స్వధర్మమునుండి భ్రష్టులగుచుఁ దమ యోగక్షేమములనయినను నుపేక్షించునవస్థకు వచ్చియుండఁ వారు పంచముల నుపేక్షింపఁగూడదని పల్కుటవలన లాభమేమి? అట్టిదశయందున్నను వారు పంచములను బూర్తిగాఁ బరిత్యజించియుండలేదు. పూర్తిగాఁ బరిత్యజింపబడినచోఁ బంచము లింతకుఁబూర్వమే దేశమున నశించియుందురు. కాని యటుల జరుగలేదు. పంచములు క్షీణించుటలేదు; దేశములోని పంటలు వారిహస్తములందుఁగలవు; వారికిఁ దినుటకుఁ దిండిలేకపోలేదు. వార లితరదేశములందలి పనివాండ్రకంటె బాగుగ సన్నవస్త్రముల ననుభవించుచున్నారు. భరతఖండమందలి కొన్ని యితరజాతులకంటెనుగూడఁ బంచములు సుఖముగా జీవించుచున్నారని నమ్మవలయును. భరతఖండమున జన్మించినవాఁడు పంచముఁడయినను, యూరపుఖండమునఁబుట్టిన పెద్దమనిషికంటెనుగూడఁ దనకును బరమేశ్వరునకును దనకును నితరమానవులకును దనకును దొరతనమువారికినిఁ గల సంబంధమును బాగుగా గుర్తించుచున్నాఁడనియు ధర్మబుద్ధియుఁ బాపభీతియుఁ గలవాఁడనియు మోక్షమల్లరు మొదలయిన ఖండాంతర గ్రంథకర్తలు వ్రాసియున్నారు. పశ్చిమదేశములందు జనులుకొందఱు మనదేశమందలి పంచములకంటెను శోచనీయమయిన దౌర్భాగ్య మనుభవించుచున్నారు. లండను న్యూయార్కు పేరిసు బెర్లిను మొదలుగాఁగల పట్టణములందుఁ బాపము తోడను దారిద్ర్యముతోడను గ్రుళ్లుచున్న చీఁకటిగల కోణము లెన్నిలేవు! అట్టిస్థితికి వచ్చుట క్రైస్తవమతబోధకులను నిందింపవచ్చునా? భరతఖండమునందు మాత్రము పంచముల స్థితికి బ్రాహ్మణాదులను నిందించుట తగునా? మఱియుఁ బశ్చిమదేశములందుఁ గొన్నిజాతులు కొన్నిజాతుల ననేకవిధములఁ బీడించుచుండిరని చరిత్రలందు విని భరతఖండమునందును నట్టిదౌర్జన్యముగలదని యూహించి పంచములను బ్రాహ్మణులు మొదలయినవారు బాధించుచున్నారని కొందఱు చెప్పుచున్నారు. మనదేశము

యుద్ధి కార్యములును గలవని జాతీయసభలోను దొరతనమువారిసభలోను వాదించిన వా దింపవచ్చును. కాని నిరాకరించుటలేదు గావున దేశమున మన సంఘసంస్కారులొం డుచున్న కంఠశోధ వివేకము లేకపోవుటవలన సంభవించుచున్నది. మానవులందఱి కిని సమానమయిన స్వాతంత్ర్యముగలదనుసూత్రము నవలంబించినవారికి స్పర్శనుగూ ర్చిన ఖివాదము నిరర్థకముగుచున్నది. కొన్ని జాతులకేమైన బాధలుండినచో నయ్యవి రాజకీయ వ్యవహారములందుఁ బాల్గొనుటవలన నశింపఁగలవు. కావున రాజనీతియందుఁ గౌశలము ముకద్దైనఁ గలవారిప్పుడిట్టి నిష్ప్రయోజనములైన వివాదముల నెత్తరు.

శ్రుతిధర్మసంజీవిని.

ఇత్యాది శ్రుతిధర్మములను బోధించుచు నూత్నములైన దురాచారముల ఖండింప వలయుననుసదుద్దేశముతోడనే యిప్పటికి సంవత్సరమునరనుండియుఁ బ్రచురింపఁబడు చున్నది. కొందఱు పండితులు లేత ధుపక్రమమునందే కేవల మీయుద్దేశమునే నెఱ వేర్పక కొన్ని విరోధములఁగూడఁ బెంచునట్లు కనఁబడుచున్నదని యభిప్రాయపడి యొక వ్యాసముగూడ వ్రాసియిచ్చిరి. అయినను నావ్యాసమును బ్రచురింపక యీపత్రికపై సదభిప్రాయమునే యిచ్చియుంటిని. ఇప్పటికిని నూత్నములైన దురాచారముల ఖం డింప సమర్థమైనదనియే నాయభిప్రాయము. కాని క్రమముగా బోధింపఁదగిన ధర్మ ములఁగూడ మృదుశైలింగాక కలహకారకమగు శైలితో బయలువెడలుచు ధర్మబుభుత్సు వులను శాంతమనస్కులను నగు సత్పురుషుల హృదయముల కొంకింత వెగటుగలుగఁ జేయుచున్నయది. జి యస్ టి సరస్వత్యాదులంగూర్చియు నాంధ్రాది పత్రికాధిపతులఁగూ ర్చియు గండ్రపుఁగత్తుమున్నగువానింగూర్చియు నేతత్సంపాదకులును దత్సహచరులును బ్రచ్ఛన్నవ్యక్తులగు గాత్రస్నపదాదులును వ్రాసిన వ్యాసములఁదిలకించినవారి కీసం గతి విశదీకరింప నవసరముండదు. సంస్కర్తలమనుకొనువారింగూర్చి ప్రచురించువ్యా సములసంగతి యటులుండనిండు. ప్రాక్తనాచారపరులగు పండితులఁగూర్చికూడ నదియ శైలి యుపయోగింపఁగడంగుట కడువిచార్యము. జగత్ప్రఖ్యాతులును శిష్టాగ్రేసరు లును నగు బ్రహ్మశ్రీ మల్లాది రామకృష్ణసోమయాజులుగారిపై నిందాస్ఫోరకములగు ననేక సంగతులు ప్రచురించుచున్నవారు.

సోమయాజులుగారితో నేతత్పత్రికాసంపాదకు లింతకుమున్నె విరోధించియు న్నవారగుట నా పూర్వవిరోధ మిప్పట్లుఁ దీర్చుకొనుచుండిరి. అదెద్దియైన, అద్వైతా

పండితీర్థులను నొకస్వాములవారు శంకరసిద్ధాంతమును నిందించుచుఁ బ్రథమను నొక సంస్కృతగ్రంథమును విలిఖించిరి. అయ్యది యద్వైతులకందఱకును నగ్రాహ్యమగుట సోమయాజులుగారు భ్రమభంజనియను పేర నొకఖండనమువ్రాసిరి. కల్యాణానందభారతీ స్వాములవా రహంకారధ్వంసినిచే దాని ఖండించుటయు మరల సోమయాజులుగారు బాలబోధినితోఁ బ్రత్యుత్తరించిరి. ఈపత్రికాసంపాదకులు స్వాములవారికి ఛాత్రులు. కనుకనే ‹‹ సికింద్రాబాదు ప్రధానాంధ్రోపాధ్యాయపదవిభ్రాజి శివానుగ్రహవిరాజ శివపుగపువీరభద్రపాకయాజి'' యను బిరుదములతో 1917 వసం॥ మే 19వ తారీఖున భ్రమభంజనీనిరసనమని సోమయాజులుగారి గ్రంథముపై నొక విమర్శనమువ్రాసిరి. ఆవిమర్శనము తుదినున్న యీక్రిందిపంక్తులు వారిపైఁ గలవిరోధమును వ్యక్తీకరించెను.

‘‘పైవిమర్శనమునుబట్టి శ్రీసోమయాజిగారికి శంకరసిద్ధాంతవేతృత్వముకాని విమర్శనాకౌశలముకాని యేమియు లేదని ధ్రువపడుచున్నది. ఇట్టివారు విమర్శనగ్రంథముల వ్రాయ మొదలిడుటయె తప్పు. మొదలిడిరిపో. తమతప్పును దమగురులుజూపించినప్పుడు దానిని దిద్దికొనకుండుట మరియొకతప్పు. దిద్దికొనకపోయినను నొకమూలనుండక మీఁదుమిక్కిలి గురుధిక్కారము గావించుట మరింత పెద్దతప్పు. ఈతప్పులను మభ్యపరచి యొప్పులుగాజేసికొనుటకై పండితులను బాధించుట యింకొకతప్పు. మీఁదవేలుపఁబడినతప్పులను రక్షించుకొనుటకై దురభిప్రాయములను బ్రకటింపఁ బత్రికాధిపతులను బురికొల్పుట వేరొకతప్పు. ఇట్లిన్నితప్పులనుగావించి ‘‘తాజెడ్డకోతి వనమెల్ల జెరిచె’’ నన్నట్లు శ్రీ జంధ్యాల గౌరీనాథశాస్త్రిగారిని నభినవసరస్వతీపత్రికాధిపతులను శ్రీ వామదేవతీర్థస్వాములనుగూడ నీవివాదములోనికిదింపి వారికిగూడ నగౌరవము నాపహింపజేయుట తప్పులలోనెల్ల పెద్దతప్పు. ఒకతప్పుజేసి దానినిరక్షించుకొనుటకై వేయి తప్పులు గావించుటకంటె సోమయాజిగారు ఒకయభివాదనముచేసి గురులయనుగ్రహమునుసంపాదించుకొని యవమానవిముక్తినిగాంచుట యుచితమనితలంచెదను’’

ఇట్లు చిరకాలముక్రిందనే పాకయాజిగారి దృష్టికి సోమయాజులుగారి యొద్ద నిన్నితప్పులుదొరకినప్పుడు చచ్చిపోయినశ్రుతిధర్మముల మరల జీవింపఁజేసెడి యీసుమయమున నింక నెన్ని దొరకుచుండవచ్చు ? కనుకనే వారి పరశ్లోకాన్వయజ్ఞానశూన్యత. బైటఁబడినది. అనభిజ్ఞాత శ్రౌతాచమనత యభివ్యక్తమైనది. వేయేల విద్వత్సోమయాజిత్వము వెలికివేయఁబడుచున్నది.

కం॥ వేదాంత శాస్త్రబోధన మెదురయశమును గడించి మించినవాఁ డీ
భూదేవాగ్రణి, యట్టిఁడె హా ! దేవానాంప్రియుఁడని యనఁబడెడి నిటుల్,

సీ॥ కాశీపురింగూడఁ గాలూఁదవచ్చిన స్త్రీ పునరుద్వాహ మాపినాఁడు,
దొడ్డయుర్లాంసభఁ దొంగిచూడఁగవచ్చు తరుణీవివాహముం దఱిమినాఁడు,
వేయిపండితులుగల్గు వేపర్ణసభ విశిష్టాద్వైతవాదంబు సాఁగి నాఁడు,
తగు నుపన్యాసకతాశక్తినీపాటి గానరాఁడను కీర్తి గాంచి నాఁడు
ధర్మసంస్థాపనమునందు దక్షమైనయట్టి యత్యద్భుతప్రజ్ఞ యమరియున్న
రామకృష్ణమనీషి వీరలకునిట్లు దోషసాహసియుతుఁడు గాఁదోఁచె నకట !

ఉ॥ ధర్మము నాశమొందుటకుఁ దా నెదరొడ్డి మనీషియాట దు
ష్కర్మలొనర్చువాదముల ఖండనసేసి సనాతనంపుఁ ద
ద్ధర్మము నిల్పఁ బాటుపడు తాదృశుఁడైన మహానుభావుపై
మర్మవిభేదకంబులగు మాటలు వ్రాయఁ గలం బెటాడునో

విద్వద్బృంద పరివేష్టితులగు విరూపాక్ష పీఠాధ్యక్షులు వెల్లివార్కై కాఁబోలు వెనుక వీరిచే వీరశైవమత సిద్ధాంతమును విచ్ఛిన్నముం జేయించిరి. చెన్నపట్టణవాస్తవ్యులగు నున్నతోద్యోగులు పలుమంది కన్నులు లేనివారై కాఁబోలు ము న్నీ సోమయాజులు గారిచే నెన్నియో సంస్కృతోపన్యాసములిప్పించి మన్ననల్కావించియుండిరి. పలుదేశములవారును దెలివిమాలిన వారై కాఁబోలు ధీరశ్రేష్ఠులని వీరిం బిలిపించి వివిధోపన్యాసంబులను వినుచుందురు. సంస్కృతభాషావిదు లనేకులు సత్యానభిజ్ఞులై కాఁబోలు శంకరభాష్యాదులెన్నో యీ శాస్త్రిలవారి సన్నిధిం జను వుకొనుచుందురు.

స్కాందమహాపురాణాంతర్గత నాగరఖండము. అ ౭౭ శ్లో ౨౩' ౨౪

యత్ర ధర్మో హ్యధర్మేణ పీడ్యతే సురసత్తమ, అసత్యేన తథా సత్యం భూపాశ్చోరైస్సదైవతు, గురవశ్చ తథా శిష్యైః స్త్రీభిశ్చ పురుషాధమాః, స్వామినో భృత్యవర్గైశ్చ మూర్ఖైశ్చాపి బహుశ్రుతాః,

ఏతదాంధ్రీకరణము. ఆ ౧ ప ౯౨

సీ॥ ధర్మమధర్మంబు దాడికిఁ బడలేక యటవీస్థలంబులం దడఁగియుండు,
సత్యమసత్యంబు చాడ్పునఁ బుడమిలో జనరంజకము గాక తనుతఁ గాంచు,
పండితుల్పామరపరిహాసపాత్రతఁ గొఱగానియట్టివారై కూరుచుంద్రు
గురులు శిష్యులతోడ గుద్దులాడఁగలేక మౌనముద్రవహించి మనఁగఁజాతుఁ
రంగనాథులైపోదు రఖిలమనుజు, లధిపు లాత్మీయభృత్యుల కగ్గమగుదు,
రవనిపాలురు చోరుల నాశ్రయింతు, రింద్ర! కలియుగ వైభవం బేమనందు,

ఎన్ని వేలవత్సరములక్రిందనో వ్రాయఁబడిన యేతత్పురాణవాక్యముల యమోఘత కానందపరవశులై కాఁబోలు సోమయాజులుగారు సంపాదకీయవ్యాసములయందును బరకీయవ్యాసములయందును బేరుపెట్టియుఁ బెట్టకయుఁ దఱచు దూషితులగుచును నీవ్రాతలకు మీ రేల ప్రత్యుత్తరమీయరని ప్రశ్నించువారి సముత్సుకమనమాత్రము "జిత్వా సర్వాణ్యరణ్యాన్యతివిషమమహాగుల్మదుర్గాణి దైవాత్ప్రాప్తం మాం పక్కణాంతం బత భషకతతి ర్బుక్కనై ర్ధిక్కరోతి, లజ్జంతే హంతునేషాం మదకరటిఘటాకుంభకోటీ విపాటక్రీడా ధారేయధారా మమఖలు నఖరాః కింకరోమి 'క్వయామి" యను

శ్లోకముం జదువుచు నిరుత్తరులగుదురే యున్నవారు. ఇక్కాలికాలమున కిట్యాది స్థాలదు. ప్రతిదూషణములు పనికిరావన్న మహాత్మ్యాంశములకు జవాబు ముఖ్యమే యైయున్నది. అట్లుకానిచోఁ దమవిద్వత్త యెంతెంగిన పలుకుబడివారిల్లి విది పాటింపకున్నను సామాన్యులు సంశయగ్రస్తులగుచుందురు. కొన్ని శ్లోకములకే యర్థముఁ జెప్పినట్లు ప్రతివాదులు చాటుసమయమునకా యలత్యభావముచే నాపేక్షవహించియుండుట! పాకయాజిగారు విమర్శనీయములు కనఁబడినప్పుడు విడువకుందురు గాక. విషయవిమర్శనమే యావశ్యకముగాని వ్యక్తిదూషణ మనవసరము. శ్రుతిధర్మసంజీవనమే కర్తవ్యమైనచో వ్యక్తిదూషణములమాని యింకను పట్టివిద్వాంసులవద్ద ధర్మసూక్ష్మములగ్రహించి సనాతనధర్మము నించుకయేని విడనాడక వ్యాసములఁ బ్రకటింపవలయును.

అట్లయిన మన పత్రికలు చాల వ్యాప్తింగాంచెడిని. అటుగాక దూషణభూయిష్ఠములైనచో నివియే దూషణపాత్రములగును. ఇట్టివిద్వద్దూషణములు సుజనహృదయములకు మనశ్శల్యములు గాకమానవు. అందువలననే కొందఱిది సుపథము కాదని యీపత్రికవిషయమై వ్రాయందొడంగిరి. మన్మాంబురపురు బతిలాఘకారియగుట పట్టి వారిలలో నొకటియగు వేమూరి శివస్వామిశాస్త్రిగారి వ్యాసముం బ్రకటించితిని. పాకయాజిగారును నేనును జిరపరిచితులమై యిరువురము సనాతనధర్మవ్యాపనశీలురమేయై యభినవమతోన్మూలనమునకు యత్నించుచున్నవారముగుట నిట్టి మా పత్రికలు రెండును క్షీరోదకన్యాయమున వర్తించుట యావశ్యకము. కనుకనే మనకు విషయవిమర్శనము చాలుననియు దూషించుచు దూషితులమగుట వలదనియుఁ బ్రత్యక్షమందే యాయనతో ముచ్చటించుచు వచ్చితి. నామది కెవ్వరిదూషణము నిష్టముకాదు సరికదా విద్వద్దూషణము, అందును మహావిద్వాంసులగు సోమయాజులవారి దూషణము మొదటికే యనభిప్రేతమగుకతమున శివస్వామిశాస్త్రిగారి వ్యాసము ప్రకటింపవలసివచ్చినది. వారి వ్యాసము నే ప్రకటించితిగాని తమ పత్రికపై నెప్పటికిని దురభిప్రాయపడువాఁడను గాను. అట్టి నన్నింతలోనే సంఘసంస్కారిం జేసిరి. నేనును బదుమూఁడు సంవత్సరములనుండి పరమతఖండనమే ప్రధానముగను భావప్రధానముగను బత్రికం బ్రచురించుచున్నవాఁడ. తమ రజస్వలావివాహఖండనాదులఁగూడ నాపత్రికయే ప్రకటించినది. తన పత్రికవలె విశ్వరూపముం జూపకున్నను సముచితకార్యమున స్వశక్త్యనుసారము పాటుపడుచునే యున్నయది. ఇట్టిది సోమయాజులవారి దూషణకై పరితపించుచు విద్వద్దూషణము పనికిరాదని వ్రాసిన శివస్వామిశాస్త్రిగారి వ్యాసమును బ్రచురించినంతమాత్రమున సంఘసంస్కారిపత్రికయైపోయెనోటు. నేను సంఘసంస్కారిని. కవిరాజ శ్రీ పాదకృష్ణమూర్తిశాస్త్రిగారు సంఘసంస్కారులు. శివస్వామిశాస్త్రిగారు సంఘసంస్కారులు. రామకృష్ణసోమయాజులుగారు సంఘసంస్కారులు. అగుదుముగాక. శ్రుతిధర్మసంజీవకత్వమన్వర్థమగుట కష్టముగాని సంఘసంస్కారిత సార్థకము కాకపోదు. శివస్వామిశాస్త్రిగారి దుశ్చరిత్రములో శ్రుతిధర్మముండదని తెలిసికొని ప్రతిశ్రుతమును బ్రకటింపనందులకు మీ మిత్రులు వందనీయులు.

పత్రికలపని లోకుల దుశ్చరిత్రలఁబ్రకటించుటకాదు. కావున నిట్టిపండితనిందలకుఁ జోటీయక ప్రకటితములకుఁ బశ్చాత్తాపము వెలిఁబుచ్చుటకుఁ బాకయాజిగారు

ప్రార్థితులు, ఇట్టియుత్తరము వారికిని మాకును గల స్నేహసంబంధమును బట్టియే వ్రాయవలసి వచ్చినది. ఇందులకన్యథా భావింపక గుణముండిన గ్రహించుటయు లేకున్న విస్మరించుటయు నే ముఖ్యకర్తవ్యము. అట్టుగాక మరల నేవిధాగ్రహము వెలువడినను దానితో సమానముగనో న్యూనముగనో ప్రత్యుత్తరమీయక తప్పదు. ఇట్టి యుత్తర ప్రత్యుత్తరములతో నొకతద్దగదిలోనే చేరిన మీరెండు పత్రికలును గలహించుచుండుటఁ జూచి లోకులు పరిహసింపకుండుటయుఁ దప్పదు. సనాతనమతవ్యాప్తికై పాటుపడెడి మన ముభయులము నొక్కటై దుర్మతస్థులతోఁ బోట్లాడవలెఁ గాని విభజించి దభిప్రాయభేదములున్నను నవి మనలోమనమే పరిహరించుకొనవలయును. కుటుంబకలహము గూడదు. ఈక్రమము ననుసరించి మొదలు కల్యాణానందభారతీస్వాములవారికిని రామకృష్ణసోమయాజుల వారికినే వివాదము ఘటిల్లక యుండవలసియుండె. అది దేశదురదృష్టవశమున సిద్ధమైనది. శిష్యప్రశిష్యులద్వారమున శాఖోపశాఖలు పెట్టుచున్నది. ఇప్పటికేని ధర్మవ్యవస్థాపన దక్షులైన యామూలపురుషులే దీని మందీభవింపఁజేయుదురుగాక. అవధానిశిరోమణులగు కాశీకృష్ణాచార్యులుగారిచ్చినసలహాయే యీవ్యాసమున స్పష్టీకరింపఁబడియున్నది. ఈపత్రికతో మొదటినుండియుఁ గొంతసంబంధముకలిగియున్న పెద్దిభట్ల వీరయ్యగారును నిదియే సలహా యిచ్చినట్లు వినవచ్చెడిని గాని యింకను నది బహిర్గతము కాదయ్యె. స్వాభిప్రాయము దెలుపుభార మావీరయ్యగారిపైనుండుఁ దప్పక యుండియున్నయది. ఇదియే సలహాను బలుమారులు ప్రత్యక్షముగను బత్రికాద్వారమునను దెలిపి ప్రయోజనము గానక మొదటినుండియుఁ దనచేఁ బోషింపఁబడుచు నత్యభిమానపాత్రమైయున్న యీ పత్రికనుగూర్చి యేనమండ్ర లక్ష్మీనరసింహముగారువ్రాసిన యుత్తర మీదిగువఁ బ్రకటించి విరమించుచున్నవాఁడను.

— పత్రికాధిపతి.

శ్రుతిధర్మసంజీవని [బెజవాడ] పత్రికయొక్క స్థితిగతులను కన్నులారఁ దిలకించుచూ వింకను దానికి పోషకవర్గములోనుండినవారలను నన్ను నిందింపఁబోవు ఆస్తిక మహాజనులకు విశదీకరించుటకై వారికి నేను వ్రాసిన లేఖనుసీదిగువనుప్రచురించుచుంటిని.

బ్రా॥ యేనమండ్ర లక్ష్మీనర సింహముగారి యొద్దనుండి బెజవాడ.	బ్రా॥ శివపురపు వీరభద్ర సోమ యాజిగారికి గవర్నరు పేట, బెజవాడ.

అయ్యా, మీరు బెజవాడకువచ్చి సనాతనధర్మములను వెల్లడించుటకు నొకపత్రికను స్థాపించు నుద్దేశముతో నాసహాయ్యమునకొరకు నాయొద్దకువచ్చి నాతోఁ బ్రసంగించినదినములలో మీరు ప్రసంగించియుండిన మ॥రా॥రా॥ చెరుకుపల్లి జమ్మిశాస్త్రుల్లుగారికిని మీకును కల్యాణానందభారతీస్వాములవారికిని మీకును గల సంబంధము మీసంఘమునకు శిష్టాగ్రేసరులగు పండితప్రకాండుల పైగల ద్వేషభావము నెఱింగినవాఁడనగుటచే మీస్థాపింపఁబోవు పత్రికకు పండితసహాయ్యముండవలయును. ఇట్టివారిలో సంబంధము గలిగియున్నచో పండితసహాయ్యము మీకు కలుగదు. పండితసహాయ్యము కలుగకున్న నిట్టి పత్రిక నెరవేరుట దుర్లభము. కావున మీరు పైసంఘముతో సంబంధములేకుండ పత్రికను స్థాపించిన లోకోపకారకముగ నుండునని నేను మీతో చెప్పగా దానికి మీరంగీకరించి "నేను నట్లేచేయ నెంచితి"నని చెప్పియుంటిరి.

ఇంతియేకాక మాపత్రికాప్రచారమునకైన ముద్రాయంత్రములతో నీపత్రిక ధర్మార్థము లోకులకు నా రిజిష్టరు చేయించి యిచ్చెదను. నే నుచితముగా పనిచేయుదును. దీనితో నాకేయింతయు ధన సంబంధము నుంచుకొనని చెప్పియున్నారు. అంత కొంతకాలమునకు ముద్రాయంత్రమును దెచ్చి డిక్లరేషను మొదలగునవి జరిగినపిమ్మట ధర్మార్థముగా రిజిష్టరు చేయించుటను గూర్చి నేను మీతో ముచ్చటింపగా బ్ర॥ పెద్దిభొట్ల వీరయ్య పంతులు గారిని ముసాయిదా వ్రాయించుడని కోరితిననియును వారు వ్రాయించుచున్నారనియును మీరు నాతో చెప్పితిరి.

మీరు స్థాపించు పత్రికకు శ్రుతిధర్మసంజీవినియను పేరు పెట్టుటకు నిశ్చయించి ప్రథమసంచికను ముద్రింపించునపుడు "ధర్మములను గూర్చి చెరుకుపల్లి బుచ్చిరామయ్య గారు వ్రాయుదురని విషయసూచికలో వ్రాసి ముద్రించిన కాకితము తెచ్చి నాయంగీకారముకొరకు నాకు జూపగా ఇట్టి వ్యాసములు పండితులు వ్రాయదగినవి కాని యితరులు వ్రాయతగినవి కావు. అందు ముఖ్యముగా సంబంధముగలిగించుకొనకూడదని నిర్ణయించుకొనిన బుచ్చిరామయ్య గారి పేరు తగదు. లోకము విశ్వసింపదని నేను చెప్పగా మీయిష్టానుసారముగా వారి పేరు తీసివేసి పండితులగు బ్ర॥ వేమూరి శివస్వామి శాస్త్రి గారి పేరు పెట్టుదునని చెప్పి మొదటముద్రించిన దానిని తీసివేసి అప్పటికి శాస్త్రిగారిచే వ్రాయించి వారి పేరుతో వ్యాసము ప్రకటించియున్నారు. సంబంధము ఎవరితో నుండకూడదని మొదట నిర్ధారణచేసుకుంటిమో వారి సంబంధమే క్రమక్రమముగా గలిగినది. మొదట స్వాములవారి సంగతులు వారి వ్యాసములు ప్రకటించుచూవచ్చితిరి. నానురాను చెరుకుపల్లి బుచ్చిరామయ్యగారు మొదలగువారు శ్రుతిధర్మములను, శిష్టాచారములను వెల్లడించుటకు ప్రధానులైరి. ఇట్టి యీమీసంఘమువారు ధర్మశాస్త్రములు వ్రాయునప్పుడేమి సిద్ధించునో ఫలమెట్లు పరిణమించునో వ్రాయ ననవసరము గదా. శిష్టలోకమునంతయు దూరుటయును శిష్టాగ్రేసరులగు పండితులనందరను వంచించుస్వభావములో స్వేచ్ఛగా వారివారి పూర్వకక్షలుదీరునట్లుగా నోటికి వచ్చినట్లెల్ల మాటలాడుచు వ్రాయుటయును సిద్ధించుచున్నది. ఇదిగాక గాంధిమహాత్మునిగూర్చి విమర్శనము లేవియు నిప్పుడుచేయుట యుచితముగాదని నేనిచ్చినసలహా నంగీకరించుచు. నికమీదట నట్టివిషయము లేమియు వ్రాయనని నాతో చెప్పియుండియు ఆవిషయమును మానరైరి. ఇట్టి దుస్థితులు గలుగునప్పుడు నివారించుటకితరుల కధికారముగలుగునట్లుగా మీరు ప్రథమములో చెప్పిన రీతిని మీ పత్రికయు ప్రెస్సును పబ్లికునకు చెందునట్లు ధర్మార్థముగా నిప్పటివరకును రిజిష్టరుచేయించి యిచ్చియుండరైతిరి. ఇట్టిస్థితిలో మీపత్రికకు పోషకులుగాగాని చందాదారులుగాగాని ప్రోత్సాహకులుగాగాని యుండుటయనగా శిష్టాగ్రేసరులగు పండితులను మహాత్ములను దూషించుటయు తన్మూలమున నరకకూపంబులం గూలుటయేయని నాయభిప్రాయము.

కాబట్టి మీశ్రుతిధర్మసంజీవినీపత్రికలో ప్రధానపోషకులుగా ప్రచురింపబడు నా పేరు నింతటనుండి ప్రచురింపకుండుటకును మీపత్రికను నాకు పంపకుండుటకును కోరుచున్నాను.

బెజవాడ,
౧౯-౧౧-౩౧

చిత్తగించవలెను.
యనమండ్ర లక్ష్మీనరసింహాం.

ఉ॥ ప్రశ్రియభావముందవిలి పాశ్చాత్యబోధిత జాతియోగ్యక
ర్మాశ్రియముంబొనర్చి మహిమాతిశయంబులఁగాంచి మించి బ్రా
హ్మశ్రితులైనవారి కులమంతయు బగ్గునమంటవెట్టి వ
ర్ణాశ్రమధర్మముల్ విడతురా? ద్విజులార! కులఘ్నులౌదురా? 88

శా॥ పణ్యాచారము లేలగైకొనెద రప్పా! తప్పులేదంచు నై
ర్గుణ్యంబేటికి స్వీకరించెదరు సంకోచంబు లేకుండ బ్రా
హ్మణ్యంబేటికి మంటఁగల్పెద రధర్మంబేల పాటింతురీ
“త్రీణ్యేతాని సతాంసకృత్త”ను వచోరీతిన్ విమర్శింపరే 89

శా॥ భావమ్మందుననేని యేవరక మాపాదించునో యున్ భయం
బావంతైనను లేక వేదముల కన్యాయార్థముల్ చెప్పి నా
నావర్ణంబుల కైక్యముంజొనుపు యత్నంబింతమీ కేల “స్త్రీ
భ్యోపృధ్గాభ్య” యటన్న సూత్రమయినన్ యోచించి భాషింపరే

శా॥ క్షోణీదేవి బహుప్రకారముల సంక్షోభింప నన్యాయ ని
ర్మాణంబుల్ గ్రహియింపనేటికి వృథా మాత్సర్యమింతేల “నా
రీణాం షట్ ఖలుదూషణాని” యని దారిం జూపె మీకేమియున్
బ్రాణాపాయముగల్గదా మనువు మార్గంబైన వీక్షింపరే 91

చ॥ ఉలుకొకయింతగల్గ కరుణోదయమందున స్నానసంధ్యలున్
గలిగి శుచివ్రతంబున, త్రికాలములందున నగ్నిహోత్రముల్
సలిపెడు బ్రాహ్మణోత్తముల సత్కులమందునఁ బుట్టినట్టి వా
రల గతి నేఁటికెట్టులవురా! కడవారల పాలఁగూలెనే 92

చ॥ సమయము మీఱకుండిన ద్విజన్ముల వీర్యమునందుఁ బొల్చు న
య్యమితబలంబునన్ బ్రథములై నను నేఁటిదురాగతాను వా
కమునగతి ప్రభావులయి కానక ద్విత్రిచతుష్కమంబుఁ బం
చములయినట్టి వారల విచారము భారముగాదె! యేరికిన్ 93

ఉ॥ ఆగ్రహావర్తనంబులడుగంటె మనంబు తదేకనిష్ఠగా
నిగ్రహావృత్తినొందఁ బరఁగున్ నీతివిభూతి ఘటిల్లు జ్ఞానయో

గ్రహాణప్రభావముదిఁ గల్గుఁబాయక బలుమాటలేల! యా
విగ్రహపూజకన్న సకల వేఱొకమార్గము ముక్తికున్నదే 94

ఉ॥ బోధకు మూలమంచుఁ బరముం గలిగించెడి చిత్తశుద్ధికిన్
సాధనమంచెఱింగి మును సన్మతితోడఁ బ్రతాపరుద్రభూ
నాథుఁడొనర్చియుండెడి ఘనక్రియలం గనుగొంచు విగ్రహా
రాధన గూడదంచనెద రా? నగ రా? తగువారు చూచినన్ 95

ఉ॥ ప్రాథమికస్థితిం గని పురాతనవీరుల నీతివిస్ఫుర
ద్గాథలఁ గల్గి కీరితిని గాంచిన భారతమందుఁ జూపవి
ద్యాధనుఁడేకలవ్యు చరితంబు నెఱింగినవారు విగ్రహా
రాధన గూడదంచనెద రా? నగ రా? తగువారు విన్నచోన్ 96

సీ॥ విఘ్నంబులడఁగించు విఘ్నేశ్వరుని పూజ
చిత్తశుద్ధినొసంగు శివుని పూజ
వివిధసౌఖ్యములిచ్చు విష్ణుదేవుని పూజ
బలమిచ్చు వాయుసంభవుని పూజ
కోరినసంపదల్ గూర్చు భార్గవి పూజ
భుక్తిముక్తులొసంగు శక్తి పూజ
మించువిద్దలఁ బ్రసాదించు భారతి పూజ
పుత్రపౌత్రులనిచ్చు ధాత్రి పూజ 97

గీ॥ అనఁగ నీరీతి లెక్కలేనట్టి పూజ
లున్న, వవ్వానికి ఫలంబులున్న వనుచుఁ
బలికినట్టి మహర్షులఁ దెలిసియైన
విగ్రహారాధనంబులు విడువకుండు॥

చ॥ స్మృతులకువన్నె పెట్టెదరు శీలముచే నపవిత్రులైన దు
ర్మతులకు నందకుండు పరమార్థపథంబున సంచరింతు ర
చ్యుతమగు మోక్షమార్గమున కున్ముఖులై చరియింతు రా పతి
వ్రతలగు బ్రహ్మచారిణుల పావనధర్మము సన్నుతించెదన్॥ 98

చ॥ ఇహపరలోకసంతతులకెల్ల పురుషా గతియైన పాఁడు స
న్నిహితుఁడు ధర్మభర్త మరణించినచో సతియైనదానికిన్
సహగమనమ్ము చేసినఁ బ్రశంసితమయ్యదిగాక మోక్షధూ
ర్వహమగు బ్రహ్మచర్యమున వర్తిలినన్ బరమార్థమబ్బెడిన్ 99

క॥ ఆచమనవిధి నెఱుంగని
వాచాటులమాటలెల్ల బరమస్మృతి ధ
ర్మాచారచతురపాంథి
వీచీసమధికసహస్రవిసరములో యోన్ ॥ 100

క॥ కాలవిపాకం బేమనఁ
జాలుదు విద్యోశలనిందు స్వస్వగుదప్రి
శాళనవిధి నెఱుఁగని వా
చాలుల వచనములు మనకు శాస్త్రములో యోన్ ॥ 101

క॥ సీటుగఁ బోట్లాడంగల
పోటరులే మనకు గొప్పమునివరులై రిం
కేటికి శ్రుతు లేటికి స్మృతు
లేటికి ధర్మములు శీలమేటికిఁ జెపుఁడీ॥ 102

సీ॥ పంక్తిపావనులైరి పసులు తల్లియటంచు
రేఁచు భార్యగఁ జూచు వ్యామోహమతులు
బ్రాహ్మణాగ్రణులైరి పరమునీచపుఁగూళ్ళ
కుడిచి మూతులు మాసికొనెడి ఘనులు
శిష్టపుంగవులైరి చెడిపెలకడఁ జేరి
చిమగుకర్జములెల్లఁ జేయు జనులు
ధర్మబోధకులైరి తమతప్పు విడనాడి
పరుల దోసములెన్ను భవ్యగుణులు
గీ॥ సభల కధ్యక్షులైరి రొక్కసంధ్యముకన్
యైన లేకుండ సర్వవర్ణాశ్రమముల

నుద్ధరించెదమనెడి ప్రబుద్ధులెల్ల
న్యాయమతులార! యోభారతీయులార!

సీ॥ శక్తియింతయు లేనియుక్తి యుక్తియటంచు
గమకింతు రేటి కీభ్రమము మీకు
రక్తియింతయు లేని భుక్తి భుక్తియటంచుఁ
బ్రలపింతు రేటి కీకులుకు మీకు
భక్తియింతయు లేని వ్యక్తి వ్యక్తియటంచుఁ
దపియింతు రేటి కీతమము మీకు
ముక్తియింతయు లేని సూక్తి సూక్తి యటంచు
గణియింతు రేటి కీగుణము మీకు
గీ॥ తెలిసి తెలియని మాటలు పలుకకుండఁ
దగినవారలు చెప్పిన నెగురకుండ
నణఁగియుండెడి సత్వ మెట్లబ్బు మీకు
న్యాయమతులార! యోభాతీయులార!॥ 104

సీ॥ కలనైన నన్యకాంతలఁ దలంపనివాఁడు
భగవంతుఁడని వేఱపలుక నేల?
జగమెల్ల మాయికంబుగఁ జూచి కొనువాఁడు
సర్వజ్ఞుఁడని వేఱచాట నేల?
త్వష్టాపిశాచి మర్వ్రాత్తిగాల్చిన వాఁడు
ముక్తాత్ముఁడని వేఱ పొగడ నేల?
వేదమాతృసపర్య విడువకుండిన వాఁడు
కృతకృత్యుఁడని వేఱ గతుక నేల?
గీ॥ సుగుణయుతులైన వార లీజగతిలోన
నందఱికిమించి తేజమ్ముఁబొందుచుండ
వెలయుదురటంచునిఁక వేఱ తెలుప నేల?
న్యాయమతులార? యోభారతీయులార!॥ 105

ఇటులనే యచ్చటచ్చటఁ బురాణాదిగ్రంథములందుఁగాని యితరగ్రంథములయందుఁగాని కల యర్థవాదాదిపరములగు శ్లోకములకుఁ బూర్వాపరగ్రంథసందర్భానుసారముగాఁ దాత్పర్యనిర్ణయము చేయునెడల జన్మముచే జాతి చెప్పుటలో నేవిధమైన బాధయు లేవనియు నొక్కొకజన్మమందు నిర్ణిమిత్తముగా జాతిమార్పు గలుగుననుటకు బాధకముగుననియుఁ బ్రాజ్ఞులకుఁ దెలియక మానదని గ్రంథవిస్తరభీతిచేఁ బ్రధానములగు కొన్ని ప్రతిపక్షవాక్యాభాసలు విమర్శింపఁబడినవి. ఆర్యులారా! మనము సర్వజ్ఞమూర్తులును భగవదభిప్రాయవేత్తలును గామక్రోధాదిశూన్యులును లోకోపకారాసక్తులును నగు ఋషులచేఁ జెప్పఁబడిన ధర్మముల నాచరించినయెడల నన్నిజాతులవారము నిహపరశ్రేయస్సులను బొందుటలో సందియము లేదు. ఆఋషులు జన్మముచే జాతి యేర్పడుననియుఁ దమతమజాతి కుచితమగుధర్మముల నాచరింపవలయుననియు నాయాజాతుల కాయాధర్మములనియుఁ జెప్పియున్నారు. ఆ శాస్త్రశ్లోకములు చూపింపఁబడినవి. మన మెప్పుడును ననర్థసంపాదకమైనట్టియు నిష్ప్రయోజనమైనట్టియు వ్యాపారము చేయఁగూడదు కదా! జన్మమువలన జాతి యేర్పడుననియు నొకజాతివారిధర్మములు మఱియొకజాతివా రాచరింపఁగూడదనియు నటులాచరించినఁ బరమార్థహానియు నరకము ననుభవించుటయు నీచజన్మములఁ బొందుటయుఁ గలుగుననియు శాస్త్రములు చెప్పుచున్నవి. ఈదృగనర్థసంపాదకమగు విరుద్ధధర్మ మాచరణచేయఁగూడదు. అది యనర్థసంపాదకముగాదనుటకుఁ బ్రమాణములు గనుపించవు. ధర్మాధర్మములు ప్రత్యక్షసిద్ధములు కావు. శాస్త్రప్రమాణముచే నిది ధర్మమనియు నిది యధర్మమనియుఁ దెలియవలెను. ధర్మాధర్మములు విశేషముగాఁ బరలోకములకును జన్మాంతరములకును నుపయోగించును. లౌకికవ్యవహారమునకు సంబంధించినవి కావు. కావునఁ బరలోకాదులకొఱకై సర్వేశ్వరుఁడగు దేవునియొక్కయు నాయనయాజ్ఞానువర్తులగు ఋషులయొక్కయు నాజ్ఞను మనము తప్పఁగూడదు. మఱియు మన మీవర్ణ

శూద్రులు చేయఁగూడదనియు వారల ముట్టఁగూడదనియుఁ జెప్పుచున్నారు కదా! ఐకమత్య మెట్లుఁదటస్థించునని యందురేని. నిజము బ్రహ్మక్షత్రియాదులకుఁ గొందఱికే వేదాధ్యయనాధికారమున్నదనియు శూద్రులకును స్త్రీలకును లేదనియుఁ జెప్పుదుముగాక. దానివలన మనమైత్రికి భంగము లేదు. మనయందఱికిని బితృస్థానీయుఁడగుదేవుఁ డట్లుఁ జెప్పియున్నాఁడు. ఇప్పుడు మనవారు గల్పించినది కాదు. మనవారు కల్పించినారనుట పొరపాటు, అనాదిగా సమస్త గ్రంథములందును నిట్లు వ్రాయఁబడియున్నది. ఆగ్రంథములందుఁ గామక్రోధాదులచేఁ గొందఱు వ్రాసినారనుట ధర్మముగాదు. అట్టులనుటకుఁ బ్రమాణము లేవియు లేవు. మనపెద్ద లొకరిని జెఱుపవలెననునభిప్రాయముగలవారు కారు. ముక్తసంగులు జ్ఞానులై ప్రజలయందఱిక్షేమమును గోరుచు వారివారికిఁదగిన ధర్మములను భగవదాజ్ఞానుకూలముగా గ్రంథములయందు వ్రాసియున్నారు కాని శూద్రాదులను దక్కువగాఁ జేయుటకు వ్రాసినవారు కారు. నిజముగా విచారించిన వేదాధ్యయనాదులు లేనిమాత్రమున శూద్రాదులు నింద్యులు కారు. వేదాధ్యయనాధికారమాత్రమున బ్రాహ్మణాదులు గొప్పవారు కానేరరు. వేదాధ్యయనము లేకున్నను దేవుఁడు తమకుఁదగునని చెప్పినధర్మమును జక్కగా నాచరించి భక్తిగలవాఁడై పురాణాదులయందుఁగల సర్వధర్మములను దెలిసికొని జ్ఞానముసంపాదించినయెడలఁ బరమం దత్యమైనసుఖమును సంపాదించుకొనును. ఈ లోకమందు బ్రాహ్మణసమానుఁడని శ్లాఘనపాత్రమగును. ఎంతగొప్పయధికారము గలిగినను మాతండ్రితాతలు గొప్పవారని చెప్పుకొనుచు స్వధర్మములను వదలితిరుగుచుండు బ్రాహ్మణుఁడు శూద్రునికన్న నెంతయో హీనమగుగతిని బొందును. కావున వేదాధ్యయనాధికారమున్నంత మాత్రాన బ్రాహ్మణుఁ డేధర్మముఁ జేయకయుఁ గామక్రోధాదులను జంపుకొనకయుఁ బరక్షేమరతుఁడు కాకయు నుత్తమశ్రేయస్సును బొందఁజాలఁడు.

కం॥ కావున నట కేఁగందగ, దీవిధమున లేదు త్రోవ మఱిచుకొనుమిక౯,
కావుము నీదుకుమారుని, బోవుద మఱువెయ్యకుండ పొంతకు మాతో౯". ౨౫౧

వ॥ అని యిట్లు వాక్రుచ్చుటయు విదితసకలధర్మరహస్యయగు నందిని
నెంధేయు నిట్లనియె. ౨౫౨

ఆ॥ "పరులప్రాణములకు భంగమ్ముగలుగుచో నట్లుచేయు టుచితమగునుగాని
సమ్మతింపఁబోరు స్వప్రాణరక్షకై సుజనవరులుధీని సురభులార! ౨౫౩

కం॥ సత్యమున నిలిచె ధర్మము, సత్యమునన నిలుపఁబడియె సకలజగంబుల౯,
సత్యవచనంబుతోడన నిత్యము మర్యాదమీఁద నిలిచెడు నుదధుల్ ౨౫౪

కం॥ హరికొసఁగి ధరణియంతయుఁ బరమాహ్లాదమునఁ జొచ్చె బలి పాతాళం,
బరుదేరఁ డిప్పటికినతఁ, డెఱుఁగవొకో సత్యనిష్ఠ యే యిది యనుచు౯ ౨౫౫

కం॥ ఎవ్వఁడు తాము న్నాడిన యవ్వాక్యము నడపఁజాలఁ డాధీశూన్యుం
డెవ్విధమైనయఘంబును నవ్వుచు నొనరించు దొంగ నాఁబడి యవని౯". ౨౫౬

వ॥ అనినవిని తత్సహవాసినులగు ధేనువులు మఱియు నిట్లనియె, ౨౫౭

ఆ॥ "ఈవు వందనీయవే నందినీ! సురాసురుల కందఱికిని, సుగుణఖనివి,
సత్యనిష్ఠకొఱకు సంత్యజించుచునుంటి వదలఁదరముకాని ప్రాణములను. ౨౫౮

ఉ॥ ఏమనిచెప్పఁగాఁగల మింకేము శుభాంగిరో! నీకురంగట౯,
ధీమతి! ధర్మసూక్ష్మములఁ దెల్పుచునుంటివి, సత్యమందున౯
నీమది సర్వకాలమును నిల్పుచునుంటివి, కానఁ బోయి త్వ
త్కోమలవత్సముం గుడిచి కొందల మందకు మింక నందినీ! ౨౫౯

వ॥ నీవు మమ్ముంగూర్చి చెప్పినదంతయు నిర్వర్తించెద, మిదియునుంగాక సత్య
రతుల క్రియారంభ మెన్నటికిని నిష్ఫలంబు కానేరదనియుఁ దలంచెద" మని యనుటయు
నందిని స్వసఖీజనంబును వీడ్కొని పుత్త్రశోకపీడితయగుచుఁ దత్సందర్శనంబున నిరాశ
యై పతివియుక్త యగు చక్రవాకాంగనవిధంబునను వృక్షంబునుండి జారిపడు తీవవడువు
నను గ్రుడ్డిదానిమాడ్కి నడుగడుగునం బడఁబోవుచు "నిద్రించు పెద్దలను బరిభ్రమించు
గుసుమంబున్నన వనాధిదేవతలంతయును మద్వత్సంబును రక్షింతురుగాత" మని ప్రార్థిం
చుచు నెడందఁ బరితపించుచుం బోయిపోయి తనుత్తమకంఠరవంబై నోయి తెలిచినవు డెల్ల
వాఁడికోలలు చూపఱకు భయావహంబగుచుండ సాట్టహాసరబుగా వాలంబు నాడించుచు
సెలవుల నాకుకొనుచు నిజమార్గంబు నిరీక్షించుచు నుండు క్రొవ్విన పులిని సమీపించి ౨౬౦

ఉ॥ "సత్యముమీఁద నిల్చఁబడి సల్పినబాసల నన్నిటిన్ మదిన్
నిత్యము సంస్మరింపుచును నేనరుదెంచినదాన నెండి, త్వ
ద్వృత్త్యనుకూలకర్మమును వీడక నైతిని మామకీనమౌ
పాత్రమొసర్చి తృప్తిఁగన నామిషమున్ భుజియింపు వ్యాఘ్రమా!" ౨౬౧

ఆ॥ అనివచించుటయును నతిదుష్టమయ్యు విరాగమగుచు వ్యాఘ్రరాజ మపుడు
విడిచి ప్రాణభీతి నెండియు సత్యాళి నేగుదెంచుగిడ్డి కిట్టులనియె, ౨౬౨

తే॥ "సత్యవాదినిరో! నీకు స్వాగతంబు, సత్యవంతుల కశుభంబు జరుగదెపుడు,
నత్యుగ్రమ్మునను నీవు బాసఁ జేయ నేమిచేయుదునో యని సంశయించుచుంటి, ౨౬౩

కం॥ పీడిక్రూరామతి జంతులఁ బీడింతునటంచెతెంగి భీతిల్లక నీ
వాడినమాటం దప్పక తోడనయరుదెంచుకతనఁ దుష్టిజనించెన్, ౨౬౪

తే॥ భద్రగుణ! నే దురాచారపరతఁ జేసి ఘోరనరకంబులోపలం గూలకుంటెఁ
గాన బాపాత్మమగునన్నుఁ గరుణఁ జూచి మంచియుపదేశమొనరించి మనుపవమ్మ,

కం॥ తల్లీ! సత్యాచారములెల్లను నీపోలినంట నెద్దియు నీకున్
దెల్లముగానుండదటం చుల్లమునందేను దలఁచుచుండితిఁ గానన్. ౨౬౬

తే॥ ఇహపరంబులరెండింట నెచ్చుసుఖము పడయురీతిని ధర్మసర్వస్వమిపుడు
సంగ్రహంబుగ బోధించు మంగళాంగి! తొలుదొలుసత్సంగమున కిదే ఫలముగాఁగ"

వ॥ అనుటయు నన్నందిని యిట్లనియె, ౨౬౭

తే॥ "కృతయుగంబునఁ దపము యుత్కృష్టమనిరి, త్రేతలోపల ధ్యానంబ త్రిదివహేతు,
వధ్వరమునన ద్వాపరమందు సుగతి, కలియుగంబున దానంబ ఫలద మరయ.

ఆ॥ అన్ని దానములను నత్యంతముత్తమం బల చరాచరముల కభయదాన,
మదియొసర్చువాఁడ యఖిలభయంబుల విడిచి బ్రహ్మమునఁ బ్రవిష్టుఁడగును" ౨౭౦

కం॥ అనుటయుఁ బులి మెల్ల మిట్లను, "నోశుభ! హింసమాని యన్నముతోనే
తనుయాత్ర చేయుచుండెడి ఘనులే యభయప్రదానకర్మార్హులిలన్. ౨౭౧

తే॥ లేదు హింసవినా మాకు లేశమేని ప్రాణధారణసదుపాయ, మందువలన
హింసకములైన మాబోంట్ల కించుకంత సుఖము గూర్చెడి ధర్మంబు చొప్పఁ జెప్పు"

చం॥ అనవిని నందినీసురభి "యన్మహిమంబునఁ ద్వద్వ్రముక్షా
తిని మును బాణుచేతను బ్రతిష్ఠితమైన తదీయలింగ మీ
వనమున నున్న, దీవు ప్రతివాసరమున్ దరుణోదయంబునన్
జని యొనరించు దానికిఁ బ్రసన్నముగాఁగఁ బ్రదక్షిణంబులన్. ౨౭౩

శా॥ కేలున్ మోడ్చి ప్రదక్షిణంబు లిటు లుత్కృష్టంబుగాఁ జేయుచో
వాలాయంబుగ నొందఁగాఁగలవు నీ వాంఛించు నన్నింటి శా
ర్దూలశ్రేష్ఠమ! యింతకన్న నెదియున్ దుశ్శక్యమా నీకటం
చాలోచించెద"నంచుఁ జెప్పి పులి కా వాలింగమున్ జూపుడున్. ౧౨౪

ఆ॥ తన్నఖాయుధమును దల్లింగసందర్శనమునఁ దక్షణంబునను మృగాకృ
తిం ద్యజించి తొంటిదేహంబు దాల్చె దుర్వాసుశాపమునను వదలఁబడుచు.

శా॥ రాజ్యంబేలుచుఁ బుత్రమిత్రయుతుఁడై రాజిల్లఁ దా నొక్కటన్
బూజ్యుం డొకముని రేగుదెంచి సరవిన్ భోజ్యంబు యాచింప ట
ష్టాజ్యప్రాజ్యముగాఁగ మాంసయుతమౌ నన్నంబు వడ్డించుటన్
ద్వ్యాజ్యంబౌ పొలవెట్టినాఁడవనుచుం దన్మౌని కోపంబునన్. ౧౨౬

ఉ॥ శాపమొసంగియేగుటయు సర్వము జ్ఞప్తికిరా నృపాలుఁడా
హాపడి దానికిట్లనియె "హైహయవంశభవుండనైన యు
ర్వీపతి నేను బూర్వమునఁ, బిల్తురునన్ గలశుండునాఁ బ్రజన్
తాపసుఁడిచ్చుశాపమునఁ దాల్చినవాఁడను ద్వీపిరూపమున్. ౧౨౭

కం॥ అయ్యెడఁ బ్రసాదితుండయి యెయ్యంబునఁ జెప్పె "నందినీధేనువు నీ
కెయ్యెడ లింగముఁ జూపునొ యయ్యెడనా శాపమోక్ష"మంచును సురభీ!

కం॥ ఆనందిని నీవేయగు, దేనెలుఁగం గలిగినాఁడ నీదినమునకున్
గాన మహాభాగా! యిఁక నేనొనరుచుప్రశ్నమునకు నిడు ముత్తరమున్. ౧౨౯

ఉ॥ ఎక్కడిదీప్రదేశ? మిఁక నే నెటుపోవలె నాదు ప్రోలికిన్?
చక్కనితెరఁ జెప్పి ననుఁ జయ్యనఁ బంపు మహాత్మురాల!" యం
చక్కరిణిన్ వచించుటయు నెంతయు సంతసమంది గిడ్డితా
నక్కుతలాధినాథునకు నాదరపూర్వముగాఁగ నిట్లనెన్. ౧౩౦

ఆ॥ "వృజిననాశకంబు వివిధతీర్థమయంబు నఖిలకామదంబు నగుచు మిగుల
మంచిపేరుగాంచు చమత్కారపురవరక్షేత్ర మీప్రదేశ మోక్షితీశ! ౧౩౧

కం॥ ఎది యన్యత్ర తపస్వుల కొదవును సంవత్సరమున కొకనాఁటికి యా
పదము లభించెడి నొడయఁడ! సదమలమతితోడ నిచటనలుపు తపమ్మున్.

ఆ॥ ఇట్టులలఁచికాదె యేఁ బూతచిత్తనై యుర్విధమున్ద్యజించియును సుతంబుఁ
గాలతోడ స్నపనపరిచర్యసలుపు లీలింగమునకు భక్తిసంగతముగ" ౧౩౨

వ॥ అనియిట్లు వక్కాణించుటయు ౧౩౩

సీ॥ "నందినీ! నీవింక నందనుకడ కేగి తడవుచు మెయి పాల్పు గుడిపికొనుము,
గోక్షేమమా! నీవు గోష్ఠంబుకడకేగి చుట్టాల నెల్లరం జూచుకొనుము,
సురభి! నీకొఱకుఁగా శోభించుచున్నట్టి చెలియల నెల్లరం గలసికొనుము,
స్కందవ! నీయెడఁ జాలమోహంబుతో నుండు పరిచయస్థుల నెల్ల నరసికొనుము"
యని యనేకగతుల నయ్యావుపసు లేఁకు విమలమతిని మంగళముల సంగి
యాత్మవిషయమైన యుపశిష్ట చరితంబు నీకును జెప్పదలఁచి యిట్టులనియె, ౨౫౯
శా॥ "ఏతత్క్షేత్రము విన్నవాఁడ మును పే యే బ్రాహ్మణాస్యంబునన్,
ప్రీతింబల్కులఁ దద్విశేషముల సంపృచ్ఛించియున్నాఁడఁ, గా
నీ తద్దర్శన మాచరింపఁ దలఁప న్విస్తీర్ణ రాజ్యక్రియా
త్యాతంకంబునఁజేసి సంతతము భోగాసక్తి నంటెంగడున్, ౨౬౦
చం॥ స్వయముగ నద్ది ప్రస్తుతము సన్నిధి సేసెను, నింక నేది యె
ట్లయినను వీడ దినిని, మహాత్ముఁడు తన్మని దైవచోదితుం
డయియ యొసంగె శాపము, నహో! భవితవ్యత యట్టులుండ నే
క్రియ నిఁక నీశుభాఖ్యమగు క్షేత్రము మున్న సమీక్షితంబగున్" ౨౬౧
చం॥ అనియిటు నందినీ సురభి నావలఁబంపి మహీశుఁ డవ్వనం
బునఁ గలయట్టి లింగమును బుద్ధిఁ దలంచుచు వెండికొండకం
టెను ఘనమైనయాలయము రీవిని గట్టఁగఁజేసి తత్పురో
భవభువిఁ దాఁ జసించుచు దివానిశము ల్వసియించె భక్తిమై, ౨౬౨
తే॥ తత్ప్రభావంబునంజేసి ధరణిపాలుఁ డల్పకాలంబులోన నేయాజ్ఞికులును
బడయఁజాలని యట్టి యపునరావృత్తిపదముఁ బడయఁగలిగెను బ్రాహ్మణప్రవరులార!
తే॥ అచటఁ గార్తికమాసంబునం దెవండు దీపమును బెట్టు వాఁడొందు దివ్యపదము,
మార్గశీర్షంబునం దందు మహితగీతిఁ బాడు వానికి లభ్యమౌఁ బరమపదము, ౨౬౩
కం॥ కలుషఘ్నంబగు నేతత్కులశేశ్వరమహిమ మీకుఁగాఁ జెప్పితి నీ
లలితకథఁ జదువువాఁడును గలుషములను బాసి పొందుఁ గైలాసంబున్, ౨౬౪

— • రుద్రకోటి మాహాత్మ్యము • —

వ॥ అయ్యొకిమీఁదు తత్ప్రదేశంబున సుమామహేశ్వరులం బ్రతిష్ఠించి సుజన దృష్టిసుఖప్రదంబగు పెద్దయాలయంబొకటి గట్టించి దానిముందర నిర్మలజలపూరితంబును దామరతీవియలచేఁ నలంకృతంబై ప్రకాశించునదియును నగు నొకకుండంబు నేర్పఱిచి దానఁ దానమాడి మాఘశివరాత్రిని మహాభక్తిచే నయ్యుమామహేశ్వరులఁ బూ

జించుజనుండు మరలఁ బుట్టఁడు. దానికిఁ బూర్వమున నగస్త్యకుండసమీపంబున సకలపాప నివారిణియు మహాపుణ్యయు నగు నొక్కవాపి గలదు. దాన స్నానముసేసి ఫాల్గున శుక్లాష్టమియం దుపవసించువరుం డిష్టార్థసిద్ధి వడయును, నవ్వాపికి దక్షిణంబున సాంఖ్య యోగస్థుండగు కపిలుని సిద్ధికి మూలభూతంబగు కపిలానది గలదు, దాని ప్రాగ్భా గంబునం దొల్లి శతసహస్రసంఖ్యాకులగు సిద్ధులు సిద్ధిగాంచిన సిద్ధక్షేత్రంబు విరాజిల్లె డి, నెవ్వఁ డెయ్యదిగోరి యచ్చటఁ దపంబొనరించు వాఁ డారు నెలలలోఁ దప్పక యది పొందంగలుగుఁ, దత్క్షేత్రంబునకు దిగువఁ జతురస్రంబును సర్వపాతకనాశినియు సర్వ దా మహానదీజలంబులచేఁ బ్రక్షాళ్యమానయు విష్ణుసంబంధియు నగు నొకశిల యరుగుచుం గనుపట్టెడు, దానియందర గంగాయమునాసరస్వత్యాత్మకంబగు త్రివేణి భుక్తిముక్తిద యగుచుఁ బ్రవహించుచుండెడు, దానిపైఁ దగులఁబెట్టఁబడినవారికి నందును విశేషించి బ్రాహ్మణులకు నిశ్చయంబుగ మోక్షంబు చేకూరెడు, వారి చితాభస్మంబు గోమృత మాత్రంబై కనుపట్టుచుండెడి, నదిరయొత్తింగి మృతులైన బ్రాహ్మణుల నచ్చట సంస్కరింప వలయు, దానికే యుత్తరదిగ్భాగంబున మహాత్ములగు దాక్షిణాత్యులచేఁ బూజింపఁబ డుచు రుద్రకోటి వర్తిల్లెడి, చమత్కారపుర క్షేత్రంబునగల సదాశివుమహాత్మ్యంబు విని తద్దర్శనవాంఛమై దక్షిణదేశస్థులగు ధరణీసురులొక్కకోటిమంది యచ్చోటికిం జను దెంచి యమ్మహాదేవుని ముందు నేఁజూచెద నేఁజూచెదనని వంతంబులు పలుకుచు నెవఁ డింటు మహాయోగస్వరూపుండగు నీశ్వరుని జేరుదన వీక్షించు వాఁడు మహాపాపుండని దొట్టూవెట్టి వరుగెత్తుటయు భక్తిప్రీతుండగు నమ్మహేశ్వరుండు తదభిప్రాయం బెఱిఁగి కోటిరూపంబుల వ్యవస్థితుండై యందఱకును నేకకాలంబున దర్శనం బొసంగుటం జేసి యది మొదల నాస్థానంబు రుద్రకోటినా విఖ్యాతంబయ్యె, ఆరుద్రావర్తంబును విలోకించి ప్రహృష్టాంతరంగుండగుచు నారదుండు ౨౨

తే॥ "రుద్రకోటిని భువిలోన రూఢముగను నధికపుణ్యంబుఁ జేసిన యట్టివారు
కార్తికాషాఢ చైత్ర మాఘ సితపక్షగత చతుర్దశిఁ బూర్ణిమం గాంచగలరు, ౨౩

కం॥ జననశతంబున నొనరుచు ఘనపాపముగూడ నొక్కఁగడెలోపల నా
శనమొందఁగలదు జనులకుఁ గన రుద్రావర్తనామక క్షేత్రంబున్, ౨౪

కం॥ రుద్రావర్తమునకు నచ్ఛిద్రగతిని సితచతుర్దశీతిథిఁ జని యా
భద్రదుఁడగు యోగీశ్వరు రుద్రుని గనుగొన్నయెడల రూపఱు నఘముల్,

కం॥ ఎవఁడీరుద్రావర్తపు భువి యోగులసవిధమందుఁ బూతాత్ముఁడై శ్రా
ద్ధవిధిని నిర్వర్తించెడు సవనసహస్రఫలమొందు నరగున వాఁడున్, ౨౬

క॥ ఉపవాసపరుఁడగుచును శుభ జాగరణంబొనర్చు సజ్జనుఁడు త్రి
విష్టపమునకుఁ జనును గామగవిపులవిమానంబు నెక్కి వేల్పులు పొగడన్,

క॥ అచ్చటను సాహితాగ్నియు సచ్చరితుఁడు నైనయట్టి శిష్టసురున కెవం
డిచ్చెడిని గపిలధేనువు నచ్చతురుఁడు త్ర్యంబకాప్తుఁడౌ ప్రియము దగున్,

తే॥ శివషడక్షరమంత్రం (ఓం)కారంబు నట మహాయోగిగణముల యంతికమున
రహిజపించినవాఁడొందు రాజసూయయజ్ఞఫలమున కాఱుపాళ్లధికఫలము,

క॥ ఎవఁ డచ్చట శతరుద్రియము విధియుతంబుగను భక్తిఁ బూని జపించున్
వివిధామ్నాయాధ్యయనము దవిలి యొనర్చ నగుఫలము తన్నరున కగున్ ౯౦౦

క॥ పాడిరయు నాడిరయు నట శివు వేడినవాఁ డొందఁగలుగు వివిధాధ్వరముల్
పోడిమితోడ నొనర్చినవాఁ డొందెడిఫలము, శంకరుల దివ్యోటన్" ౯౦౧

వ॥ అనునీపద్యంబులం బఠియించి తీర్థయాత్రకుం జనిరి, నచ్చోట నే జనులకో
రిన కోర్కెలొసంగుచు నత్యంతాశ్చర్యజనకంబై బహుసిద్ధనిషేవితంబైన యుజ్జయినీపీఠం
బు గలదు, నిత్యంబును దన్మధ్యగతుండగుచు మహేశ్వరుండు మహాకాళస్వరూపంబున
వర్తించెడి, వైశాఖపూర్ణిమాదినంబున నెవ్వండు సమాహితుండై యందు శ్రాద్ధంబు పెట్టి
దేవేశుండును మహాకాళరూపుండును నగు దక్షిణామూర్తిని బూజించి యనుసరించు
వాఁ డతీతానాగత దశపూరుషులతోఁ గూడ నుద్ధరింపఁబడి శివలోకంబున వసియించు
నెవఁ డెయ్యది గోరి యోగినీబృందములతోడను కన్యకాగణంబులతోడను నందలిపీఠంబును
బ్రపూజించు వాఁ డవియన్నియు సుదుర్లభంబులైనను బొందంగలిగెడి, నచట వైశాఖ
పూర్ణిమాసియం దెవఁ డుపవసించి జాగరంబొనరించు వానికి జరామరణవర్జితంబగు
పరమపదంబు ప్రాప్తించు, మహాకాళపూజతో షోడశాంశంబైనను దులదూఁగని వ్రత
దాన జపనియమంబులవలని వృథాశ్రమం బేటి" కని యిట్లు వచియించి మఱియును

క॥ దోర్దండ యుగళపాటవ
మర్దిత బలవత్సపత్న మనుజన్యగణా!
నిర్దుష్టభక్తివినత క
పఙ్క్తిముఖాఖిలసుపర్వ పావనచరణా!

దేవామృతరసము

ఇది సిద్ధులచే నుపదేశానుసారముగా వనమూలికలచే తయారుచేయబడి మనుష్యులకు వచ్చెడి రోగములదీర్చి యనేక యోగ్యతాపత్రికలును బంగారుమెడల్సులనుబొంది వేనవేలు విక్రయ మగుచున్నది. యేవ్యాధికిని పథ్యమక్కరలేదు.

యీదేవామృతరసముచే నివర్తించనివ్యాధి ప్రారబ్ధమొక్కటియేనని చెప్పవచ్చును. వెయ్యేల సారి దీని పరీక్షించి చూచిన మీకే సంశయముదీరును, యిదివరకనేకులు సంపూర్ణముగా పరీక్షించి కొనియాడిరి. యీయౌషధముచే నివర్తియైన వ్యాధుల నీక్రింద నుదహరించుచున్నాము.

...గు	18 బలహీనము	34 గుండెనొప్పి
...రా	19 నోటికంపు	35 కీళ్ళనొప్పులు
...ప్రాయింజా	20 గుల్మం	36 సొనపుండ్లు
...నజ్వరం	21 స్త్రీకుసుమవ్యాధులు	37 రొమ్ముకుడి
...యు	22 పసిబిడ్డల ఉబ్బసము	38 నరుకుడుగాయం
...విహాము	23 నెత్తురుబంక విరోచనము	39 మూలతీట, దురద
...మెడ్లు	24 కోరింతదగ్గు, పొడిదగ్గు	40 పొగగడ్డలు
...తము	25 రుతుశూల	41 బెణుకులు
...న్నిపాతము	26 కడుపుబ్బరం	42 చెమురుపులు
...గ్గుపడిశము	27 మలబద్ధకం	43 పండ్లనొప్పి, పుప్పిపల్లు
...బ్బసము	28 వ్యాధిచేసంభవించు నపుంసకత్వము	44 చవిపోటు
...తము		45 మాడుపోటు
...ర్గం	29 పక్షవాతము	46 వ్రణములు
...దులు	30 మాంద్యము	47 నెత్తురుగడ్డలు
...కలజ్వరములు	31 వాపు	48 తేలుకాటు
తలతిరుగుడు	32 మేహాంగనులు	49 పిల్లలకుండు కర్పాణి
పులితేపులు	33 తలనొప్పి	50 పారంభకుష్టు

1 వకటి మొదలు 30 ముప్పదివరకుండు వ్యాధులకు నీళ్ళు, పాలు, కాఫీ, షర్బత్, ...మొదలైనవాటిలో మూయిష్టము అనగా రోమనికేడియభ్యాసమో అది ఒకఔన్సులో ...యౌషధము రెండుమొదలు రోగాతిశయమునుబట్టి అదుయిబొట్లువరకు వేసి లోపలికి పుచ్చుకొనవలసినది. 31 మొదలు 50 వరకుండు వ్యాధులకుపైన రాచిన 15 నిమిషములలో గుణము ... కతిపవ్యాధులకు కొంచెము నిదానముగా గుణమునిచ్చునుగాని లేకపోదు. మెత్తనిదా ...ందు రాచినపుడు మంటగా నుండుట కొంచెముబ్బుట మొదటిదినమునందు గలుగును. ...కే నివర్తించును. మంటకు తాళలేనివారు మంచిగంధములో కలిపి వ్రాయనచ్చును.

మాంద్యము సన్నిపాతము కంటిపోరలకు తప్ప తదితర వ్యాధులకు అనగా కంటివ్యాధులకు ...లపైవ్రాసిన చాలును.

పెద్దపెద్దయుద్యోగస్థులును డాక్టర్లును మాకనేక సర్టిఫికట్లనిచ్చియున్నారు. గాన గుణ ...నవెంటనే తమరును దయచేయగలందులకు గోరుచున్నాము. అన్నిచోట్లను రేజంట్లు కావల ...రును మంచికమీషన్ యివ్వబడును. వివరమునకు గాని మందునకుగాని యీక్రింది విలాసము ...లకు వ్రాయుడు.

ఔన్సుబుడ్డి 1 కి రు 2—0—0.

ఔన్సుబుడ్డి 1 కి రు 1—0—0.

దేవామృతరసం ఔషధము ప్రొప్రైటరు,
ములుకుట్ల నరసింహావధానులుగారు,
కరూరు, తిరుచినాపల్లి జిల్లా.

లేక ములుకుట్ల లక్ష్మీనారాయణశాస్త్రిగారు
చేబ్రోలు, గుంటూరుజిల్లా.

...త్తరములు ఇంగ్లీషునగాని, తెలుగునగాని వ్రాయుము,

ప్రధానపోషకులు.

శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు.

రాజా బెల్లపురవల వెంకటరాఘవేంద్రరావు బహద్దూర్,
జాగీరుదారుగారు, నవాబుపేట.

బాకరాజు పరాంకుశరావు దేశముఖుగారు, యాదవరం.

ఈనెల సొమ్ముచెల్లించిన చందాదారులు.

భీమరాజు లక్ష్మీనారాయణరావుగారు, వకీలు, వంగోలు.

రాజా కందుకూరు సూర్యప్రసాదరావుబహాదరుగారు,
జమీందారు, దేవిడి.

జంధ్యాల శివన్న శాస్త్రిగారు, హిందీపండితుడు, గుడివాడ.

చుండూరు సీతారామయ్యగారు, మర్చెంటు, బెజవాడ.

మాడపాటి గురవయ్యపంతులుగారువగైరా, రంగాపురం
వగైరా రామెష్పేటు ప్రొప్రయిటరులు, బెజవాడ.

యమ్. శ్రీనివాసరావుగారు, గూడ్సుమాస్టరు, బెజవాడ.

చీమకుర్తి బసవయ్యగారు, మర్చెంటు, గుంటూరు.

వల్లూరు వెంకటజోగారావుగారు, కరణం, ముత్తగూడెం.

రాయచూరు బండేరావుగారు, అయినాపురం.

గుండేరావుగారు, తాలూకాగుమాస్తా, సిద్దిపేట.

భిమరావు రామేశ్వరరావుగారు, కరణం, అనంతవరం.

రాజరాజనరేంద్రాంధ్రభాషానిలయము, హనుమకొండ.

పంచాగ్నుల నరసింహారావుగారు, తాలూకాగుమాస్తా,
మానుకోట.

పాటిబండ వెంకటరమణయ్యగారు, బెజవాడ.

కోడమంచిలి దుర్గయ్యశాస్త్రిగారు, ఆచంట.

గుంటుపల్లి పేరయ్యగారు, కరణం, చెన్నుపల్లి.

అభినవసరస్వతి

పత్రికాధిపతి :—జానపాటి పట్టాభిరామశాస్త్రి

ఇది యొక మాసపత్రిక, ఇందు ప్రాచీన నవీనాంధ్రప్రబంధములును తాత్కాలికవృత్తాంతములును విమర్శనములును విద్యావిషయిక మతవిషయిక వ్యాసములును ప్రకటింపఁబడును ప్రాజ్ఞసమ్మతములగు తాత్కాలిక వ్యాసములవలనఁగలుగు సానందముగాక చందాదారులకు గొన్ని గ్రంథములుకూడ నలవడును. చందా సం॥ 1కి రు 3- 0

ఈ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

1	అల్లయాచార్యవిజయము	...	0	4	0
2	కరిణికోద్ధారిణి [పూరె వీరభద్రకవి]	...	0	4	0
3	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	0
4	కంసవధ నాటకము	...	0	8	
5	చమత్కారమంజరి [సింహాద్రి వెంకటాచార్యులు]		0	4	
6	విరూపాక్షపీఠగురుపరంపర	...	0	2	0
7	నీతిగీతులు [సుమతిశతకమునకు సంస్కృతము]		0	2	0
8	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	3	
9	విగ్రహారాధనఖండనఖండనము	...	0	4	
10	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము [పత్రికాధిపతి]		0	4	
11	సంగదోషము	...	0	3	
12	గురిగింజ		0	1	
13	పులిందావివాహము [పత్రికాధిపతి]		0	4	
14	వత్సలనీతిశతకము	...	0	1	
15	శివానందలహరి [తంగెడ రామకృష్ణకవి]		0	4	
16	లక్ష్మీవిలాసము [రాయసము వెంకటపతి]		0	4	
17	నర్సారావుపేట శతావధానము [తిరుపతివెంకటీయము]		0	8	
18	పశ్యాంపుశ్యాం	,,	0	2	
19	పశ్యశబ్దవిచారము	,,	0	2	
20	పురశ్చరణము	,,	0	[illegible]	
21	శంతనురాజచరిత్ర	...	0		
22	రజస్వలావివాహఖండనము	...	0	[illegible]	0
23	వర్ణవ్యవస్థ	...	0	4	0
24	స్వర్ణకారవ్యవహారము	...	1	8	
25	శుద్ధాంధ్రహరిశ్చంద్రచరిత్రము	...	0	10	
26	తిరుపతివెంకటేశ్వరతత్త్వము	...	0	1	
27	సూతసంహిత-ఆంధ్రము	...	2	0	0

అభినవసరస్వతీ కార్యస్థానము,

గుంటూరు.